


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 6 ఏప్రిల్ 2025 14 పేజీలు


# యాసంగి పంట..

# దళారీలకే సగం..!





- యాసంగిలో సర్కార్ కు మిగిలింది సగం వరి పంటే..
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రభుత్వం కాలయాపన
- బోనస్‌కు దూరమైన సగం మంది రైతులు

2లో

**సూర్య కోనరావుపేట**

యాసంగి వరి సాగులో సర్కార్ కు మిగిలింది సగం పంటే..! యాసంగిలో సాగు చేసిన వరిపంట సగం దళారీల ఖాతాల్లోకే జమ అయింది. ఇంకా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా కాలయాపన చేస్తే ఆ వున్న పంట కాస్తా, వాళ్ళ ఖాతాల్లోకే పోయేలావుందంటూ యాసంగి సాగుదారులు వాపోతున్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో వాతావరణంలో వస్తున్న మార్పుకారణంగా రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. దళారులు అందిన కాడికి దండుకుంటున్నారు. దీనితో ఆరుకాలం కష్టపడ్డ రైతులు అన్యాయానికి గురవుతున్నారు.

## ఘనమైన చరిత్ర గల గంభీరావుపేట

# శ్రీ సీతారామ స్వామి దేవాలయం

**సూర్య గంభీరావుపేట**

- 1314వ సంవత్సరంలో ఆలయ నిర్మాణం
- 710 ఏళ్ల నుండి ఆరకుండా వెలుగుతున్న ఆకండ నంద దీపం
- రాములోరి కళ్యాణం చూతం రారండి
- శ్రీరామనవమి వేడుకలకు సర్వం సన్నద్ధం
- భక్తులకు విశాల వసతులు ఏర్పాటు



2లో

## మహనీయుల ఆశయాలను

# ముందుకు తీసుకువెళ్ళాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (మిగతా 2లో)

## ఉపాధి హామీ పథకం

# సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు ప్రా రంభం అయ్యాయి. దీనికి ముఖ్య అతిథిగా ఆది శ్రీని వాస్ పాల్గొని, పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూ (మిగతా 2లో)



# యాసంగి పంట... దళారీలకే సగం..!

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల పరిధిలో అధికారుల లెక్కల ప్రకారం రైతులు యాసంగి 18,400 ఎకరాలు వరి సాగు చేశారు.అయితే మండలంలోని అధికారులకు లెక్కలోకి రాని, సన్నా చిన్న కారు రైతులు సాగుభూములు 500 ఎకరాల వరకుఉంటాయని సమాచారం. మార్చి మొదటి వారం నుంచి కోతలు ప్రారంభించారు. ఏప్రిల్ 3 నాటికి కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు అందిన కాడికి దండుకుంటున్నారు. మార్చి నెల చివరి నాటికే పంటదిగుబడిలో సుమారుగా సగం పంట దళారీల ఖాతాల్లోకి చేరిపోయింది. అధికారుల లెక్కల ప్రకారం 2000 ఎకరాల యాసంగి పంట బయటికి వెళ్లి పోయింది. అయితే అంతకు మించే పంట బయటకు పోయిందని రైతుల అభిప్రాయం. యాసంగిలో సుమారుగా 50% పైగానే రైతులు సన్నాలు సాగు చేశారు. సగం మంది రైతులు దళారీలకు అమ్మడంతో ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ రాకుండాపోయింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులు అక్కడే అమ్మేవారి మని చెబుతున్నారు.కొంతమంది రైతులు ప్రభుత్వం పట్ల నమ్మకంతో కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలి. తగిన బోనస్ తీసుకోవాలని పట్టుదలతో వున్నారు. ఒక పక్క వాతావరణంలో మార్పులు, పైన మబ్బులు, రానున్న రెండు మూడు రోజులు వర్షాలు పడతాయనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. దీంతో కొంత మంది రైతులుదళారులకు అమ్మతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ధర క్వింటాళ్ల రూ. 2380 పలుకుంది. కానీ దళారులు,మిల్లర్లు క్వింటాలు కు 1700 నుండి 1900 కు కొనుగోలు చేసి రైతులను అందినకాడికి దోచుకుంటున్నారు.

### ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**- మాల్యాల దేవయ్య(బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు)**



యాసంగి పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయకపోవడంతో రైతుల కష్టాన్ని ప్రయివేట్ వ్యాపారస్తులు అడ్డంగా దోచుకోవడం చూస్తున్నామన్నారు. రైతుల కష్టం దళారీల పాలు అవుతున్నా ప్రభుత్వాలు చూస్తున్న తీరు సరికాద'న్నారు. ఏప్రిల్ నెల వచ్చినా ఇంకా ప్రభుత్వం, ధాన్యం ఏర్పాటుకేంద్రాలు కొనుగోలు చేయక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ాలయా పన చేయకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనమైన చరిత్ర గల గంభీరావుపేట శ్రీ సీతారామ స్వామి దేవాలయం..

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అతి పురాతనమైన 710 ఏళ్ల చరిత్ర గల శ్రీ సీతారామ స్వామి ఆలయం శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. శ్రీరామనవమి నుండి అంకురార్పణతో మొదలుకొని ఏకాంత సేవతోముగింపు పలుకుతూ పది రోజులపాటు వైభోపేతంగా నిర్వహిస్తారు. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని రంగులతో విద్యుత్ కాంతులతో బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ముస్తాబు చేశారు. ఈ నెల 4 నుండి 15 వరకు బ్రహ్మోత్స వాలను కన్నుల పండువగా నిర్వహిస్తారు.ఈ నెల 4 నుండి అంకురార్ప ణలతో మొదలై ఏకాంత సేవతో ముగుస్తుంది.

సూర్య గంభీరావుపేట 03

శ్రీ సీతారామ కళ్యాణం అద్భుతంగా వైభవంగా వేలాది మంది భక్తుల నడుమ జరగనుంది. శ్రీరామనవమి నుండి ప్రతిరోజు రాత్రి ఒక్కొక్క రోజు ఒక్కో వాహనంపై సేవ సీతారామస్వామి వారు పురవీధుల గుండా గ్రామములో ఊరేగింపుగా వెళ్లి భక్తులకు దర్శనమిస్తారు. ఆడపడుచులు ఆనందంగా భక్తితో స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలుకుతూ భగవంతుని ఆశీర్వాదాలు పొందుతారు. నిత్యం దూప దీప నైవేద్యములతో పూజలు జరుగుతూ అధ్యయన ఆరాధన ఉత్సవాలు దసరా ఉగాది హెూలీ వంటి ప్రతి పండుగలు భక్తిగా







జరుగుతుంటాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు 14 రోజులు జరుగుతాయి. వడగండ్ల వాన నుండి రైతులను రక్షించే దైవం ఈ సీతారామస్వామి. శిథిలమైన పరిస్థితులలో భక్తులందరూ స్వచ్ఛంద సహకారంతో పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లు గారి నరసయ్య గౌడ్ సారథ్యంలో పునర్నిర్మాణం చేసి 8 నెలల లోనే పున ప్రతిష్ట చేసినప్పటి నుండి దేశ విదేశాలు పలు రాష్ట్రాల నుండి భక్తుల సందడి పెరిగి కోరుకున్న వారికి కొంగు బంగారంగా కోదండ రాముడు నిలుస్తున్నారు. దేవాలయం అభివృద్ధికై భక్తులు సహకరిస్తూ ప్రాచీన దైవ సంపద భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుంది.

### - ఒక్కో రోజు ఒక్కో వాహనంపై..

ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను పల్లకి సేవ నిత్యసేవ, 5 అంతస్తుల రథములో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారి అశ్వ శేష గజ హనుమ గరుడ వాహనంపై ఊరేగిస్తారు.

### - స్థల పురాణం...

అతి ప్రాచీన శ్రీ సీతారామ స్వామి దేవాలయం కాకతీయుల చివరి రాజైన ప్రతాపరుద్రుడు 1314 లో నిర్మించినట్లు గుడి గంటపై చెక్కిన అంకెల ద్వారా తెలుస్తుంది.

### - 710 ఏళ్లుగా ఆరని నంద దీపం..

ఇళ్ళు గుడి బడి ఏదైనా నూతన నిర్మాణం చేస్తున్న సమయంలో దీపం వెలిగిస్తారు. శ్రీ సీతారామస్వామి దేవాలయ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన నందదీపం 710 యేండ్లుగా వెలుగుతూనే ఉండడం విశేషం. దీనివల్ల ప్రజల విశ్వాసం నిర్మాణ సమయంలో వెలిగించిన దీపాన్ని నిరంతరం వెలిగించటానికి అప్పటి రాజులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజుల కాలం అంతరించడంతో గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి నంద దీపానికి నూనె సమకూర్చున్నారు. అఖండ నంధదీపాన్ని చూడడానికి హైదరాబాద్ మహారాష్ట్ర కరీంనగర్ నిజామాబాద్ లాంటి సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

### - 16 స్తంభాలతో కళ్యాణమండపం.

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ముందు 16 స్తంభాలతో చతురస్రాకారంతో అతి సుందరంగా రాతితో నిర్మించిన కళ్యాణ మండపం భద్రాచలం తర్వాత ఇక్కడ ఉండటం విశేషం. ఈ కళ్యాణ మండపంలోని శ్రీరామనవమి రోజు ఆ సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా జరుపుతారు.


### - భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం...



శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రాచీన సంస్కృతికి సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ధర్మ చరణ మన పూర్వీకులు అందించిన ప్రాచీన దేవాలయాలు సజీవ సాక్షాలు. సుమారు 710 సంవత్సరాల నుండి ఆనాటి అఖండ జ్యోతి నిరంతరాయంగా వెలుగుతూ దైవభక్తి ముమ్మాటికీ నిదర్శనంగా మా సీతారామ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల శ్రీరామనవమిని పురస్కరించుకొని వైభవంగా జరిగే నవాన్మిత ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో భక్తులు తరించాల్సిందిగా కోరుతున్నాం.

**- మల్లు గారి నర్సయ్య గౌడ్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్**

### కోరిన కోర్కెలు తీర్చే కోదండ రాముడు..



శ్రీ సీతారామ స్వామి వారు కోరిన కోరికలు తీర్చే కోదండ రాముడిగా విరాజిల్లుతున్నాడు. శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగా జరుగుతాయి. ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని వడగండ్ల వర్షం కురవద్దని ముడుపులు వేయడం ఈ ప్రాంతం ప్రజల ప్రత్యేకత. ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటున్నారు.

**- వేణుగోపాల చారి, ఆలయ ప్రధాన అర్చకుడు.**

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి..

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని, 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడు కులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు.మహనీయుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా అమలు చేస్తుంద ని, పరిపాలనలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేయడానికి ఇలాంటి వేదికల ద్వారా అందించే ఫీడ్ బ్యాక్ దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి. ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాంతంలో ఉపాధి లేక ఇబ్బంది పడటం చూసిన వాడిగా మీకు ఉపాధి కల్పించడం కోసం ఈ రోజు పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.ఉపాధి హామీ పథకం ప్రారంభం చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని గుర్తు చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశానికి పేద ప్రజలకు ఉపయోగపడే పథలకలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు.ఆనాడు గరిబి హటావో, బ్యాంకుల జతీయకరణ, ఇందిరమ్మ ఇల్లు, విద్యుత్ సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, మన ప్రాంతంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో రైసింగ్ తెలంగాణ పేరుతో ముందుకు పోతుందన్నారు.ప్రజా ప్రభుత్వంలో ఇచ్చినా హామీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నాం అన్నారు.పేద ధనిక తేడా లేకుండా ప్రజలందరికీ సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఎన్నికల్లో హామీ ఇవ్వకున్న ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు.3500 మంది ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నాం అని, ఒక్క రోజు పనికి 300 పైచిలుకు రూపాయిలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

జాబ్ కార్డు లేని వారికి జాబ్ కార్డు అందించి పని కల్పిస్తామని, ఉపాధి హామీ పనికి వెళ్ళడం ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి కూడా అర్హులుగా అవుతారన్నారు.ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్పటికే టెండర్లు పూర్తయి పనులు ప్రారంభం కానున్నాయన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందజేయాలని, మొన్నటి రోజున మన ప్రాంతంలో 13 కోట్ల 66 లక్షలతో 4 నూతన సబ్ స్టేషన్ లను మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజా ప్రభుత్వంలో 15 నెలల్లోనే వేములవాడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 10 ,33/11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా సుమారు 5 లక్షల మందికి ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తోంది

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**




క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధ్రుఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మాన సిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజల తో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుం దని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమ తుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొద లగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపిం చాలని, వారికి అవసరమైన సహాయ సహకారా లు అందించేందుకు కృషి చేయడం జరుగుతుం దని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్‌కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. నిత్యం బిజీగా ఉండే డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, పాత్రికేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు అంతా ఒక చోట కలసి క్రీడా పోటీలు నిర్వహిం చడం అభినందనీయమన్నారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# రెడ్డి సంక్షేమ భవన పనుల గురించి ఎమ్మెల్యేకు వినతి పత్రం

**సూర్య బోయినపల్లి**



తడగొండ రెడ్డి సంక్షేమ సంఘం భవన మిగులు పనుల నిధుల గురించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంని కరీంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. శాసన సభ్యులు మేడిపెల్లి సత్యం స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు రెడ్డి సంఘం కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘము అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘం క్యాషియర్ గోదల మనోహర్ రెడ్డి, ఆముదల లక్ష్మా రెడ్డి, వంచ కనుకరెడ్డి, వంచ వీరా రెడ్డి, గుడి మల్లా రెడ్డి,గోగురి మహిపాల్ రెడ్డి సారాబుడ్ల కిషన్ రెడ్డి, గోదాల రవీందర్ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రప్రభ వాహనం, ఊరేగింపు శావకు ప్రాణ ప్రతిష్ట

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాల యంలో శనివారం నూతనంగా ఏర్పాటుచేసిన చంద్రప్రభ వాహనం, ఊరేగింపు శావకు వేద పండితులు వేణు కృష్ణమాచార్య, సుద ర్శన చార్య ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. ఊరేగింపు శావ తయారీలో అతి తక్కువ సమయంలో విశ్వబ్రాహ్మణులు విశేష కృషి చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష?

## - కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులకు అన్ని విధాల న్యాయం చేయాలి
## - చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో శనివారం రోజున మండల రైతు సంక్షేమ సంఘ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతులపై ఎందుకింత వివక్ష తెలంగాణ ప్రభుత్వం చూపుతుందని అన్నారు. రైతు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామని చెప్పుకుంటూ అలాగే రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చి ఎకరానికిమొదట 15000 రూపాయలు పెట్టుబడి సహాయంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం చేస్తామని చెప్పి దానిని 12000 కుదించి ఇస్తాము అని ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు చెప్తున్నారని అయితే చందుర్తి మండలంలో దాదాపు 450 మంది రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ కాలేదు రైతు భరోసా పేరున కొంతమంది రైతుల ఖాతాల్లో మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పటివరకు చాలామంది రైతులకు రైతు భరోసా అందలేదని అన్నం పెట్టే రైతులను ఆదుకోవాలి కానీ కల్లబొల్లి మాటలు చెప్పి రైతులపై వివక్ష చూపరాదని అన్నారు. మండలంలో వరి కోతలు మొదలై పది రోజులు అవుతుందని వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు కుంటి సాకులు చెప్పకుండా చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుమ్మ అంజయ్య, మరి రాజు, పోతరాజు తిరుపతి, రమేష్ రావు, రాజిరెడ్డి, లచ్చిరెడ్డి, రామస్వామి, లక్కర్సు రాజేశం, లక్కర్స్ మహేష్, సుద్దాల దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



గర్జనపల్లి గ్రామంలో బాబు జగ జ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణ రంజిత్, బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ఇసంపల్లి బాబు, జిల్లా భవన నిర్మాణ సంస్థ ఉపాధ్యక్షులు గుంటుకు నరేందర్, నగరపు పోచయ్య, సుమన్, రాజయ్య, మైకేల్, అనిల్, మల్లేష్, నర్సయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

**సూర్య చందుర్తి**




నేడు నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల కన్వీనర్ సిరి కొండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన చందుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని చెప్పారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త వారి ఇంటిపై బీజేపీ జెండా ఎగరవేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఘనంగా ఆవిరవ దినోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్,బిజెపి నాయకులు చిర్రం తిరుపతి,పెరుక గంగరాజు అంబాల శ్రీకాంత్, పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ. 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ నాయకులు రాజిరెడ్డి విగ్నేష్ రవీం దర్ మోహన్, శ్రీశైలం రమేష్ మాజీ సర్పంచ్ ఎల్లం దేవరాజ్ చంద్రం యాదవ్ రాజు ఎల్లం సంతోష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆర్మీ, నేవీలో ఉద్యోగాలు సాదించడం పట్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ మల్యాల దేవయ్య, గ్రామస్తులతో కలిసి యువకులను శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి వివేకవర్ధన్ గౌడ్ ఇండియన్ నేవీలో, పోచవేని అభినయ్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపి కయ్యారు.దేశానికి సేవ చేసేందుకు గ్రామ యువకులు ఉద్యోగం సాధించ టం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రవీందర్ గౌడ్, నాయకులు శంకర్, ప్రభాకర్ రెడ్డి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# జగిత్యాల
ఆదివారం 6 ఏప్రిల్ 2025



## సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి చౌరస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లత, అధికారులు, పుర ప్రముఖులు దళిత నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించారన్నారు. 1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప



నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు. రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘు చందర్, నాయకులు పేట భాస్కర్, బంగారు దీపక్, బొల్లి శేఖర్, బెజ్జంకి సతీష్, బొల్లె గంగారం, మాజీ సర్పంచ్ మకిలి ఇజ్రాయిల్, దర రమేష్ బాబు, భువనగిరి నారాయణ, బోనగిరి దేవయ్య, అక్క జీవన్, మేకల పవన్, గిరిధర్ ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఐకేపీ సెర్ప్ ఎంప్లాయిస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐకేపీ సెర్ప్ ఎపియం ల యూనియన్ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ ఐకేపీ సెర్ప్ ఎంప్లాయిస్ జగిత్యాల జిల్లా యూనియన్ ఎపియంల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జిల్లా కార్యాలయంకి చెందిన ఏపియం కోల శ్రీనివాస చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా కోరుట్ల మండల ఎపియం ఆనం శంకర్, ప్రధాన కార్యదర్శిగా కథలాపూర్ మండల ఎపియం పి. నరహరి,సహాయ కార్యదర్శిగా పెగడపల్లి మండల ఎపియం డి. సమత,




కోశాధికారిగా ధర్మపురి మండల ఎపియం వై.రమాదేవిని ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా ఆర్. చంద్రకళ, రాజయ్యని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల అమలులో ఐకెపీ సిబ్బంది పాత్ర అతి ముఖ్య పాత్ర అని, మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని అలాగే జిల్లాలో ఐకెపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహణ ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ గ్రామ ఐక్య మహిళా సంఘాల ద్వారా, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ గ్రామీణాభివృద్ధి డి. ఆర్. డి. ఓ సహకారంతో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా అమలు చేస్తామని అన్నారు.ఇట్టి సమావేశం మాజీ జిల్లా తొలి అధ్యక్షులు వోదెలగంగాధర్, సభ్యులు హుస్సేన్,త్రివేణి ఇంకా పలువురు ఎపియంలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మన భాధ్యత

**- పిసిసి రాష్ట్రకార్య వర్గ సభ్యుడు అంజయ్య**

**సూర్య-కథలాపూర్**

రాజ్యాంగాన్ని పరి రక్షించడం మనందరి భాధ్యత అని పిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య అన్నారు. ఎఐసిసి, పిసిసి




పిలుపు మేరకు శనివారం మండలంలోని తుర్తి - అంబారీ పేట గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరి రక్షణ పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు.రాజ్యాంగం అంటే మనం చట్టబద్ధంగా పొందుతున్న హక్కుల సముదాయమని అన్నారు. రాజ్యాంగం నియమ నిబంధనలు అన్ని కులాల, మతాల వారికి సమన్యాయమని దాన్ని కాపాడుకునే భాధ్యత మనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్, జవ్వాజి రవి, వేగ్యారపు శ్రీహరి, మ్యాదరవేని రాజు,జవ్వాజి చౌదరి, చీటి జగన్ రావ్, వెలిచాల సత్య నారాయణ,ఆదిరెడ్డి, తిరుపతి, రౌతు మల్లేశం, కరిపే సాగర్, పబ్బ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి భారత్ సురక్ష సమితి నాయకుల సన్మానం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ నాయకులు రాచకొండ రామన్న,హన్మన్ దేవాలయం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన




జున్ను సంతోష్‌ని భారత్ సురక్ష సమితి నాయకులు శనివారం జగిత్యాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, అనుమాండ్ల కృష్ణ హరి, చంద సుగునకర్ రావు, పడల శ్రీనివాస్, చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరెందుల శ్రీనివాస్, గండ్ర ప్రవీణ్ రావు, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరాజం, బస్వెట్టి ధుబ్బరజం, గడసు భుమన్న, కొత్తకొండ బాలన్నా, భోగ దేవాన్న, బొంధుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వ విప్

**సూర్య, ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఎండపల్లి మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా



లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి తాసిల్దార్ రవికాంత్, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేపీస్ విద్యార్థులకు ఐఐటి-నీట్ ఆన్‌లైన్ ట్యాబ్ మోడ్ ఎగ్జామ్ నిర్వహణ

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్‌లో శనివారం 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు స్పెక్ట్రాపయ్ టెక్ ఆధ్వర్యంలో ఐఐటి-నీట్ ఆన్‌లైన్ ట్యాబ్ మోడ్ ఎగ్జామ్ నిర్వహించినట్లు కరస్పాండెంట్ గుజెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షల నమూనాలను ముందు గానే పరిచయం చేయడం,వారి అకడమిక్ స్థాయిని పటిష్టం చేయడం ప్రధాన ఉద్దేశమన్నారు. టాబ్లెట్లు ఉపయోగించి నిర్వహించిన ఈ డిజిటల్ పరీక్ష విద్యార్థులకు సాంకేతికతతో కూడిన ఆధునిక అనుభవాన్ని అందించిందని,కెపిఎస్ యందు గత 7 సంవత్సరాల నుండి ఐఐటీ & నీట్ ఫౌండేషన్ కోర్సులు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయన్నారు.

## హనుమాన్ ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన ఉత్సవాలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ధ్వజ స్తంభ ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వేద మంత్రోచ్చారణాల మధ్య జలాధివాసం, ధాన్యాదివాసం, వస్త్రాదివాసం, పుష్పాదివాసం, హోమం తదితర ప్రత్యేక




పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ఠ చేసి, ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ ఒరుగంటి భూమారావు, అర్చకులు శ్రీనివాస్,గ్రామ నాయకులు కొత్త వెంకటి, అను పురం గంగాధర్, ముద్దం రమేష్,మక్కల సాయికుమార్, అల్లాల అంజిత్,రమణయ్య, అను పురం సత్యం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుపై శిక్షణ కోసం రాజస్తాన్ వెళ్లిన జిల్లా రైతులు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

రాజస్థాన్‌లోని మౌంట్అబూలో సేంద్రియ వ్యవసాయంపై జరిగిన శిక్షణకు రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతు గడ్డం రాజేందర్ రెడ్డి వెళ్లినట్లు ఏఓ తెలిపారు.




ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రాజస్థాన్లో సస్టైనబుల్ యోగిక్ అగ్రికల్చర్ ప్రోగ్రాం సేంద్రియ వ్యవసాయ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ఆత్మ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఒక రైతును శిక్షణ కోసం ఎంపిక చేయగా ఒక్కరే వెళ్లినట్లు చెప్పారు. మూడురోజుల పాటు అక్కడ జరిగే శిక్షణలో మిగతా రైతులతో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ...

**సూర్య, కోరుట్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన నిధులతో పట్టణంలోని 13వ, 15వ, 19వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుంద న్నారు.గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపైన ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగింది అన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 6 ఏప్రిల్ 2025




### అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం

# పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**- పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతా వాది డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వంగల తిరుపతిరెడ్డి, లంక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, నాయకులు గాజన వేన సదయ్య, తులా మనోహర్ రావు, ఎండి సజ్జు, బంగారు రమేష్, ఎండి మునీర్, మాదాసి సతీష్, శివరామకృష్ణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్, ఉపాధ్యక్షులు ఆవునూరి జగన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దంతనపల్లి చిన్న స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర రాజేష్, కుల పెద్ద ఇనుగాల రాములు, తూండ్ల రాజయ్య, దర్శనాల శ్రవణ్ కుమార్, రమేష్, శంకర్, రజాక్,తిరుపతి, అర్జున్, అనిల్, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత బోధకులు సత్యం కుటుంబానికి అండగా విద్యాభారతి బృందం

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్లో సుదీర్ఘ కాలం విద్యా సేవలు అందిస్తూ, ఇటీవల పరమపదించిన గణిత బోధకులు బాలసాని సత్యనారాయణ గౌడ్ కుటుంబానికి విద్యాభారతి బృందం అండగా నిలవడమే కాకుండా విద్యార్థులు సైతం గురుభక్తిని చాటుకున్నారు. ఈ మేరకు శనివారం ట్రస్మ రాష్ట్ర కన్వీనర్ ఆరుకాల రామశ్చంద్రారెడ్డి అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం మంచి తనానికి నిదర్శనమని, సత్యం తన జీవితకాలంలో సత్యంగా జీవించారని, పేరుకు తగ్గట్టుగా ఆయన జీవన ప్రస్థానం కొనసాగిందని, అందుకే అతనికి పూర్వవిద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు సత్యం కుటుంబానికి అండగా నిలిచి ఎందుకు ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. కరస్పాండెంట్గా సత్యం ఫ్యామిలిని ఆదుకుందామని ఇచ్చిన పిలుపుమేరకు వెంటనే అందరూ విశేషంగా స్పందించి రూ. 3.20 లక్షల ప్రేమతో విరాళాలు అందించడం జరిగిందని, ఇందుకు సంబంధించిన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ను విద్యాభారతి బృందం సత్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ట్రస్మ రామగుండం కార్పోరేషన్ పక్షాన రూ. 41వేలు కంట్రిబ్యూషన్కు సంబంధించిన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ పత్రాలను సత్యం భార్య భాగ్యలక్ష్మికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మానాలి ఠాగూర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ప్రైవేట్ టీచర్కు ఇంత స్పందన రావడం గొప్ప విషయమని, ఒక ఉపాధ్యాయుడు ఈ విధంగా ఉండాలి అనేదానికి నిర్వచనంగా సత్యం నిలిచారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్మరణ సభలో ట్రస్మ రాష్ట్ర నాయకులు బందారపు యాదగిరిగౌడ్, పరుపాటి అంజారెడ్డి, కంది రవీందర్ రెడ్డి, ఆదర్ సండే సమ్మారావు, చందుపట్ల తిరుపతి రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ చారి, జ్యోతి, శంకర్, బాపురెడ్డి, జీల రవి, డీ.హారీష్, నాగరాజు తదితరులతో పాటు పలువురు కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తి సమాజంలో మహోన్నతమైనది

**- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య**

**సూర్య- సుల్తానాబాద్**



సమాజంలో ఉత్పన్నమయ్యే అన్ని సమస్యలకు పరిష్కారాన్ని చూపించే న్యాయవాద వృత్తి ఎంతో మహిన్నత మైనదని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య అన్నారు. శనివారం బార్ అసోసియేషన్ కార్యాలయం ను సందర్శించిన ఆయన న్యాయవాదులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను సమాజంలో అమలు పరచని సందర్భంలో వాటిని సవ్యమైన మార్గంలో నడిపేందుకు న్యాయవాదులు కంకణ బద్దులై నిస్వార్ధంగా సేవ చేయాలని అన్నారు. మానవ హక్కులకు ఉల్లంఘన జరిగితే వాటి రక్షణకు న్యాయవాదులు ముందుండాలని తద్వారా వ్యక్తిగత స్వేచ్ఛను వ్యాపింప జేయాలని సూచించారు. పలు చట్టాలు, రాజ్యాంగ హక్కులపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ్ జస్టిస్ చంద్రయ్యకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు జస్టిస్ చంద్రయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయ వాదులు ఆవుల లక్ష్మి రాజం, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి,భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు,జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్,ఆవుల శివ కృష్ణ,గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం,మల్యాల కరుణాకర్, లెక్కల గంగాధర్,తిరుపతి,సారయ్య,నర్సయ్య పాల్గొన్నారు.

## కాంతారావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన స్వతంత్య సమరయోధుడు తెలంగాణ కోసం పోరాటం చేసిన తానిపర్తి కాంతారావు (100) శుక్రవారం మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, సిపిఎం నాయకులు కాంతారావు పార్థివ దేహం పై పూలు చల్లి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంతారావు మూడు సార్లు సర్పంచిగా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, కొండా తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మోహన్ రావు, సంజీవ రావు, సిపిఎం నాయకులు ప్రజలు అభిమానులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదవాడి ఆకలి తీర్చడం

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**సూర్య పాలకుర్తి**



రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్ల తర్వాత పేదవాడి ఆకలి తీరుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదవాడి ఆకలి తీర్చడం అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. దేశంలో ఎక్కడ కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. మండలంలోని పుట్నూరులో శనివారం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో సన్న బియ్యం పంపిణీ ఒకటని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కళ్ళల్లో ఆనందం కనబడుతుందని వారు కడుపునిండా తింటున్నారని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కొరకు అన్ని చర్యలు తీసుకుంటామని మరిన్ని నిధులు తీసుకొచ్చి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో ఉంచుతామని రాజ్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హాజరయ్యారు.

## సైబర్ నేరాల పైన అవగాహన ఉండాలి

**- సిఐ ప్రవీణ్ కుమార్**

**సూర్య పాలకుర్తి**



సైబర్ నేరాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఈ విషయంలో అందరూ అప్రమత్తం ఉండాల్సిన అవసరం ఉన్నదని పెద్దపెల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం సైబర్ నేరాలపైన పోలీసులు సమావేశాన్ని నిర్వహించారు. బసంత్ నగర్ ఎస్సై ఆర్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకు సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఏదో ఒక వంకతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తుంటారని ఎలాంటి అపరిచిత కాల్స్ పెట్టకూడదని అలాగే వాట్సాప్లలో వచ్చే లింకుల పైన జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. మహిళల విషయంలో షీ టీమ్స్ రక్షణ కవచంగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 100 డయల్ చేయాలని లేదా నేరుగా కూడా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని సిఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. అనుమానిత వ్యక్తుల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు హాజరయ్యారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రములో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని  కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులుగా, మాజీ ఉప ప్రధానిగా, సంఘసంస్కర్తగా దేశానికి ఎనలేని సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండయ్య, రెడ్డి రజనీకాంత్, రాచర్ల రాకేష్, బోడకుంట శంకర్ ,శ్రీనివాస్, చిన్న స్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## - అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నాం
## - హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్

**సూర్య, ఇల్లందకుంట**

రాష్ట్రంలోనే రెండో భద్రాదిగా పేరుపొందిన ఇల్లందకుంటలోని శ్రీరామ మందిరానికి శ్రీరామ నవమి రోజు వచ్చే భక్తులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగే శ్రీరామనవమి వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు కనుక ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ స్వామి వారి దర్శనానికి వెళ్లాలని సూచించారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా గుడికి వచ్చే భక్తులు చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిక్ పాకెటర్స్ ఉంటారని, ముఖ్యంగా మహిళలు ధరించే ఆభరణాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక నిఘా విభాగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. పండుగ సందర్భంగా పోలీస్ వారు సూచించిన విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే



ప్రశాంతంగా పండగ జరుపుకోవచ్చని అన్నారు. ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎలా దర్శించుకోవాలో సూచనలు చేస్తున్నామన్నారు.

1. హుజురాబాద్ జమ్మికుంట నుంచి వచ్చే భక్తులు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద డైవర్షన్ తీసుకొని పార్కింగ్ నంబర్ 1, 2లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకొని దర్శనానికి వెళ్లాలన్నారు. సాధారణంగా వెళ్లే వాహనదారులు సిరిసేడు మీదుగా వెళ్లాలని సూచించారు.

2. సిరిసేడు నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను నెంబర్ 3,4 లలో పార్కింగ్ చేయాలి. సాధారణంగా వెళ్లే వాహనదారులు వృద్ధాశ్రమం నుంచి కెనాల్ మీదుగా శ్రీరాముల పల్లి నుంచి జమ్మికుంట చేరుకోవాలన్నారు.

3. మల్యాల మీదుగా వచ్చే భక్తులు పార్కింగ్ నెంబర్ 5లో తమ వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా సాధారణ వాహనదారులు కెనాల్ మీదుగా శ్రీరాములపల్లి నుంచి జమ్మికుంటకు చేరుకోవాలని అన్నారు. శ్రీరామనవమి పండుగ కోసం చేపట్టిన ట్రాఫిక్ నిబంధనల మీద ఒక వీడియో కూడా చేశామని, భక్తులందరూ విధిగా ఆ వీడియో చూడాలన్నారు. ఆ వీడియోలో ఏ ప్రాంతాల నుంచి ఎటు వెళ్లాలో స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ప్రతి ఒక్కరు వీడియో చూసి వారికి సూచించిన విధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే శ్రీరామనవమి పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవచ్చని అన్నారు.

# రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన, ర్యాలీ

**సూర్య, సైదాపూర్**

సైదాపూర్ మండలంలోని ఎల్లంపల్లి మరియు దుద్దెనపల్లి గ్రామల్లో గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ.ఎఫ్-నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి.సి.ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పంట పరిశీలన చేస్తూ ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటితేనే పురుగుమందులు పిచికారి చేయాలని, అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి.పి.ఈ)ధరించాలని, అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు



గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరారని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని, పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగుమందులను మరియు కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు ILO-138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు. 18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పత్తిని చెత్త చేదారం లేకుండా కాటన్ సంచుల్లో ప్రత్తి ఏరుకోవాలని, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలపడం జరిగింది. పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సి.ఐ సమన్వయకర్తలు రామారావు, దమయంతి, రమేష్, సాయికిరణ్,తిరుపతి, జితేందర్ రెడ్డి, సోనీ, మమత, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## ఇద్దరు మోసగాళ్ళ అరెస్టు

**సూర్య, వేములవాడ**

మోసగించి బంగారాన్ని తీసుకెళ్లిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపారు. వివరాల్లో కెళితే జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామంకు చెందిన రుద్ర రాంప్రసాద్ 35 లక్షల రూపాయలను సౌదీలో పనిచేసే తన బావ రవీందర్ బంగారం కొని ఇండియాకు పంపించమని తెలుపగా, రవీందర్ 40 తులాల బంగారాన్ని కొని ఇండియాకు పంపించే ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న రవీందర్ వద్ద పనిచేసే కాలువ వెంకటేష్, తొంటి బీరయ్య, గడ్డం అనిల్, ఇండియాలో ఉండే ఏనుగుల నాగరాజులు ఎలాగైనా అట్టి నలభై తులాల బంగారాన్ని కాజేయాలని ఉద్దేశంతో అట్టి నలభై తులాల బంగారాన్ని రుద్ర రాంప్రసాద్‌కు అప్పచెప్తామని రవీందర్ ను నమ్మించారు. రవీందర్ వారి మాటలను నమ్మి మార్చి 26వ తేదీన సౌదీ నుండి బీరయ్య, అనిల్ లతో బంగారం ఇండియాకు పంపగా, శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న నిందితులు బీరయ్య, అనిల్, నాగరాజు ముందస్తు పథకం ప్రకారం శంషాబాద్ ఎయిర్పోర్టులో రుద్ర రాంప్రసాద్ పంపించిన సంతోష్ కు ఇవ్వకుండా, అతనిని మాటలతో మభ్యపెట్టి అట్టి నలభై తులాల బంగారం ఉన్న బ్యాగును ముగ్గురు నిందితులు తొంటి బీరయ్య గడ్డం అనిల్, ఏనుగుల నాగరాజు వేరే కారులో బ్యాగును వేసుకొని అక్కడినుండి పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితులు తుంటి బీరయ్య, గడ్డం అనిల్లను రిమాండ్‌కు పంపించినట్లు సీఐ వీర ప్రసాద్ పేర్కొన్నారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరి నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ వెల్లడించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో హన్మకొండ శరత్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు లైబ్రేరియన్ కనకలక్ష్మీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 61 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి సూచనలు, సలహాలు అందించారు. కొన్ని పరీక్షలు ఉచితంగా వారికి అందించేందుకు కూపన్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కొయ్యడ కమలాకర్ గౌడ్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల ప్రభాకర్, జగదీశ్వర్, అరుణ్, సహాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్ రేకుర్తిలో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్‌లోని విజన్ హై స్కూల్‌లో శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు ముందస్తుగా శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల వేసుకున్న సీతారాముల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలు, నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకట్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్‌కు టీఎన్జీవోల టీజీవోల సంఘం నాయకుల నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత మాజీ ఉప ప్రధాని కీర్తిశేషులు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టీఎన్జీవోల టీజీవోల సంఘం నాయకులు స్థానిక కరీంనగర్‌లోని మంచిర్యాల్ చౌరస్తాలో గల వారి విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంఘం లక్ష్మణరావు,టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్,కార్యదర్శి డా.అరవింద్ రెడ్డి, టీఎన్జీవోల సంఘం జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మిందర్ సింగ్, టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి,నాయకులు నకీర్తి కరుణాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సందర్భంగా గంగాధర మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త, భారత దేశ మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ సేవలు గొప్పయని ఈ సందర్భంగా అయన కొనియాడారు. ఈయన వెంట బిఆరెస్ నాయకులు నవీన్ రావు, విజేందర్ రెడ్డి, మేఘరాజు, దళిత నాయకులు రాజయ్య, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లిలో నేడు రాములవారి కళ్యాణ ఏర్పాట్లు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలోని శ్రీ సచ్చితానంద ఆశ్రమంలో రాముల వారి కళ్యాణ ఉత్సవాలను ఏర్పాట్లను ఆలయ బాధ్యులు బండ గోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణానికి చెందిన 55 ఏళ్ల భూపతి సంపత్ శనివారం ఉదయం నుండి ఆచూకీ తెలి యడం లేదని ఆయన భార్య హేమ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గత పది సంవత్సరాలుగా సంపత్ ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నాడని కానీ, గత సంవత్సరం నుండి ఆర్థిక ఇబ్బందులు మరింత తీవ్రం కావడంతో ఇంట్లో చెప్పుకుంటూ బాధపడేవాడని తెలిపింది. అదే విషయం మనసులో పెట్టుకొని శనివారం ఉదయం 10:30 గంటలకు హుజురాబాద్‌లో ఎవరినో కలిసేది ఉంది అని ఇంట్లో చెప్పి, ఇంట్లో నుండి వెళ్లిపోయి ఎంతసేపు చూసినా ఇంటికి రాకపోవడంతో భార్య ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రాగా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హుజురాబాద్ సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో ఆదివారం సీతారామకృష్ణ ఆలయం వద్ద, రంగనాయకుల గుట్ట వద్ద గల జ్ఞాన సరస్వతి ఆంజనేయ ఆలయం వద్ద, విద్యానగర్‌లో జరిగే సీతారాముల కళ్యాణ వేడుకలకు దేవాలయ కమిటీలు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆనాదిగా పట్టణ పాత వాడలో ఉన్న సీతారామకృష్ణాలయ సమీపంలో జరిగే కళ్యాణ మహోత్సవ వేడుకలకు దేవాలయ కమిటి అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# సమసమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

**- అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్**

**- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**

సమ సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం బైక్ ర్యాలీని ప్రారంభించారు. మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచిం



చారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ను అమలు చేసి గ్రామాల్లో దళిత కాలనీలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వెలిచాల తిర్మల్ రావు, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, రోమల రమేష్, దోమకొండ మల్లయ్య, ద్యావ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, గంగాధర శంకర్, లింగాల దుర్గయ్య, ద్యావ సంజీవ్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రమేష్, చిలుముల రాజయ్య, గంగాధర రఘు, శనిగరపు నరేష్, తాళ్ళ శ్రీనివాస్, తాళ్ళ స్వామి, తాళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



---

## వక్స్ బోర్డు సవరణ బిల్లు ఆమోదంపై

# బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వక్స్ సవరణ బిల్లు రాజ్యసభ, లోక్ సభలో ఆమోదం పొంది బిల్ పాస్ కావడంతో శనివారం సాయంత్రం బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో టపాసులు పేల్చి సంబరాలు చేపట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు కిరణ్ రీజీజు, బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వక్స్ సవరణ బిల్లు లోక్ సభ, రాజ్యసభలో ఆమోదం పొందడం



శుభపరిణామన్నారు. ముఖ్యంగా సవరణ బిల్లుతో పేద, మధ్యతరగతి ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. ప్రధానంగా దేశంలో కోట్లాదిమంది ముస్లింల ప్రయోజనాల, అభివృద్ధి కోసం ఉపయోగపడాల్సిన వక్స్ ఇన్నేళ్లుగా కొందరి ప్రయోజనాల కోసమే పనిచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. వక్స్ బోర్డు బిల్లులో సవరణలు చేసి పేద మధ్యతరగతి ముస్లింల జీవితాల్లో వెలుగులు తీసుకురావడానికి, ముస్లిం ప్రజల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచన చేసిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాకి బిజెపి మైనార్టీ మోర్చా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి. సమీ పర్వేజ్, రాష్ట్ర కార్యదర్శి బల్ బీర్ సింగ్, మైనార్టీ మోర్చా పార్లమెంటు ఇంచార్జ్ ఎండి బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి సమ్యుల్లా అహ్మద్, షహజాద్, ఉపాధ్యక్షుడు సైద్, జిల్లా కార్యదర్శి మహమ్మద్ సాబీర్, ఫయాజ్ చిస్తి, అల్తాఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని




ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో, బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం'తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

---

## FISCP ఫెలోషిప్ కాన్వొకేషన్ వేడుకలో పాల్గొన్న డా. ప్రదీప్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేరళలో జరిగిన FISCP ఫెలోషిప్ యొక్క ప్రతిష్టాత్మక కాన్వొకేషన్ వేడుకలో కరీంనగర్ శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పటల్ డా.సిహెచ్ ప్రదీప్ కుమార్ ఎం.ఎస్. జనరల్ సర్జన్ లాప్రోస్కోపిక్ సర్జన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ FISCP ఫెలోషిప్ యొక్క ప్రతిష్టాత్మక కాన్వొకేషన్ వేడుకకు ఆతిథ్యం ఇవ్వడానికి, మాస్టర్ ఆఫ్ ది స్నాతకోత్సవ వేడుకకు ఆతిథ్యం ఇవ్వడానికి అవకాశం ఇచ్చినందుకు ISCP (ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ కోలో ప్రోక్టాలజీ)కి ధన్యవాదాలు






తెలియజేశారు. అత్యంత సంతోషకరమైన విషయం ఏమిటంటే, ప్రముఖ సర్జన్ డాక్టర్ సి.పళనివేలు (భారతదేశంలో లాపరోస్కోపీ పితామహుడిగా పరిగణించబడతారు)తో వేదికను పంచుకోవడం, ఆయన నుండి 'అప్రెసియేషన్ అవార్డు' అందుకోవడం జరిగింది అని తెలిపారు.

---

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే

**- కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం రేకుర్తిలో గల రాజశ్రీ గార్డెన్స్ జరిగిన అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థుల వీడుకోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అల్ఫోర్స్ డిగ్రీ విద్యాసంస్థల చైర్మన్ రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో డిగ్రీ చదువుకునే సమయంలోనే కీలకమైనది అని ఈ సమయంలోనే ఏది సాధించాలన్న దాని వైపు దానికోసం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు. ఎంతోమంది ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప స్థాయిలో ఉన్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడాలి అని చెప్పారు. అనంతరం యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు అలాగే క్యాంపస్ డ్రైవ్ ప్లేస్మెంట్‌లలో ఉద్యోగం సాధించిన విద్యార్థులను ప్రశంసించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



భారత మాజీ ఉపరాష్ట్రపతి, స్వాతంత్ర సమరయోధులు, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం వీణవంక మండలం ఎలబాక గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మన దేశానికి చేసిన సేవలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన తెగువ గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఐలోని యాదవ్, మాజీ ఉప సర్పంచ్ వూట్ల దేవయ్య, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ వూట్ల అశోక్, కొయ్యడ జాన్, సుదర్శనం, లూకా, డానియల్, భాస్కర్, దేవదాస్, స్తెపెన్, డాన్ శీను, ఇస్సాక్, సునీల్, శ్యాం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య కరీంనగర్ టౌన్**



వావిలాలపల్లిలోని సెంట్ పాల్స్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీనా ప్రియదర్శిని, చైర్మన్ రాజ్ కుమార్ సర్ ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సాహపూరిత ప్రసంగాలు, మెరుగైన ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానంతో ప్రారంభమైంది. తన ప్రసంగంలో, ప్రధానోపాధ్యాయురాలు లీనా ప్రియదర్శిని విద్యా ప్రాముఖ్యతను, పట్టుదల, కృషి ద్వారా ఉన్నతమైన భవిష్యత్తును ఎలా సాధించాలో వివరించారు. చైర్మన్ రాజ్ కుమార్ సర్ విద్యార్థుల విజయాలను ప్రశంసించి, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది, అంతా ఆనందోత్సాహాలతో వేడుకను తలచుకుంటూ తరలివెళ్లారు.

## అపర భద్రాద్రిలో దేవాలయ పాలకవర్గ కమిటీ ఏర్పాటు

**- 14 మంది ధర్మకర్తలుగా కమిటీ ఏర్పాటు**

**- చైర్మన్‌గా ఇంగిలే రామారావు**

**సూర్య, ఇల్లందకుంట**



గత మూడేళ్లుగా ఎదురుచూస్తున్న ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ పాలకవర్గ కమిటీని ఎట్టకేలకు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 14 మంది ధర్మకర్తలతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. చైర్మన్ గా ఇంగిలే రామారావు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా బాధ్యతగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మా నియామకానికి విశేష కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి యువతకు స్ఫూర్తి బాబు జగ్జీవన్ రామ్

**- నవభారత నిర్మాణంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర - సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**- బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు**

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

స్వాతంత్ర పోరాటంలోనూ నవభారత నిర్మాణం లోనూ కీలక పాత్ర పోషించిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొ న్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మె ల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సి పల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, అధికారులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయసులో కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ భారత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, నవభారత నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. చిన్న వయసులో కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి కీలక చట్టాలను అమలు చేశారని గుర్తు చేశారు. రక్షణ మంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేనివని తెలిపారు. జగ్జీవన్ రామ్ మార్గంలో పయనించిన ఆయన కూతురు మీరా కుమారి ప్రత్యేక తెలంగాణ బిల్లులో తన వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లా డుతూ చిన్న వయసు నుండి చదువుపై శ్రద్ధ పెట్టిన బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కీలక పద వులు చేపట్టారని గుర్తు చేశారు. చదువు ద్వారానే ఆయనలో ప్రశ్నించే పోరాడే తత్వం వచ్చిందని తెలిపారు. 50 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటేరియన్ గా ప్రజాసేవ చేశారని అన్నారు. వ్యవసాయ, నీటిపారుదల, రక్షణ, రైల్వే శాఖ మంత్రిగా వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. మహిళలు చదువుకోని రోజుల్లో తన కుమార్తె మీరా కుమారిని చదివించారని అన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మీరా కుమారి లోక్ సభ మహిళ మొదటి స్పీకర్ గా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. పేద విద్యార్థుల సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడూ శ్రద్ధ చూపుతూనే ఉందని అన్నారు. చదువుతోనే సమాజంలో సమానత్వం వస్తుందని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, భారత అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారి హక్కులను ఆయన కాపాడారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవ -నికి నాంది పలికారని అన్నారు. అంతకు ముందు ఈనెల 14న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ర్యాలీకి సంబం ధించిన పోస్టర్ని ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న ఐదుగురు దంపతులకు వివాహ ప్రోత్సాహక బహుమతి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి కళాబృందం ఆలపించిన గేయాలు ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య, వేములవాడ

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు పాటు పడదామని పేర్కొన్నారు. నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు. గతంలో నుండి ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు



పోతున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా పడవ పడ్డ మరి పెళ్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వచ్చే వర్షాకాలంలో మరిపెళ్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు. గతంలో రైతులు రోడ్ ఎక్కుతాయ్ గాని నీటి విడుదల చేసే పరిస్థితి ఉండేదని, కానీ ఒక రైతుబిడ్డగా ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కక మునుపే నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు పాటు పడదామని పేర్కొన్నారు. నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు. గతంలో నుండి ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా పడవ పడ్డ మరి పెళ్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వచ్చే వర్షాకాలంలో మరిపెళ్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు. గతంలో రైతులు రోడ్ ఎక్కుతాయ్ గాని నీటి విడుదల చేసే పరిస్థితి ఉండేదని, కానీ ఒక రైతుబిడ్డగా ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కక మునుపే నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్.**

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం



మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంకు రాజన్న క్షేత్రం ముస్తాబు

సూర్య, వేములవాడ



వేములవాడ రాజన్న ఆలయంలో ఆది వారం జరిగే సీతారాముల కళ్యాణానికి ఆలయం ముస్తాబవుతుంది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఈవో వినోద్, ఆలయ అధికారులతో పర్యవేక్షి స్తున్నారు. దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం హరిహర క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఈ క్రమంలో రాజన్న ఆలయానికి శనివారం సాయంత్రం నుండి భక్తులు తరలివస్తున్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

సూర్య, రాజన్న సిరిసిల్ల

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేష్ బి గితే, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

సిరిసిల్ల

◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్

◆ ఇల్లంతకుంట

కరీంనగర్

◆ కరీంనగర్ రూరల్ ◆ తిమ్మాపూర్

◆ రామడుగు ◆ శంకరపట్నం

జగిత్యాల

◆ మెట్‌పల్లి టౌన్ ◆ కొడిమ్యాల

◆ జగిత్యాల రూరల్ ◆ మెట్‌పల్లి రూరల్ ◆ వెల్గటూర్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

కరీంనగర్ యూనిట్ కార్యాలయం

రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్

సెల్: 94929 83400

# దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రాం

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నా, దళితుల ఆకలి తీర్చిన మహనీయుడిగా చూసి విగ్రహం ఆయన ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వునికి పుచ్చుకుని రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహ రావు విగ్రహాన్ని సైతం ప్రతిష్టించామని తెలిపారు. అయితే ఈనాటికి మహనీయుల విగ్రహాలను మంథని ఎమ్మెల్యే అపహస్యం చేస్తున్నాడని, పుట్ట మధు పెట్టించిన విగ్రహాలను ఎవరూ ముట్టుకోవద్దని, తాకద్దని ఆదేశాలిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తాము పెట్టిన విగ్రహం



వద్దే టెంట్ వేయించి కాంగ్రెస్ పార్టీలోని దళిత బిడ్డలతో గొడవ పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. పవిత్రమైన ఓటు తీసుకుని మన కోసం ఒక్క శాతం కూడా ఆలోచన చేయడంలేదన్నారు. కేవలం ఒక పథకం, ఒక అభివృద్ధి పని చేసి వాటిని చూసి బతకమంటున్నారని ఆయన అన్నారు. 1800ఏండ్ల క్రితమే మన చదువుల గురించి ఆలోచన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ప్రతి మనిషికి ఓటు హక్కు ఉండాలని, రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన వివరించారు. ఇలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే నేటి వరకు వంగి వంగి దండాలు పెడుతున్నామని ఆయన ఎద్దేవా చేశారు. అగ్రవర్ణాల్లోని పేదలు అన్నింటికి అర్హత ఉన్నా ఒక్క కుటుంబం చేతిలో అణిచివేతకు గురవుతున్నారని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణిచివేతకు గురతువుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాసం మహ నీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11న మహాత్మా జ్యోతి రావుపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా బలహీనవర్గాలపై ఉందన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా మాజీసీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చైతన్యం కోసం, ప్రజాస్వామ్యం కాపాడటం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వీసా ఇప్పించి విదేశాలకు పంపిస్తామన్న మాయ మాటలకు మోసపోయిన గల్ఫ్ బాధితులకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ అండగా నిలిచారు.వివరాల్లోకి వెళితే బతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఆసరాగా చేసుకుని,నిరుపేదల దగ్గర మూడు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి, వాళ్లందరినీమోసం చేసి,గత నాలుగైదు సంవత్సరాలుగా ముఖం చాటేసి తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన కుర్మా మోజెస్‌పై అక్కడి పోలీస్ స్టేషన్‌లో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ కేసు పెట్టించి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడలోని మధురా నగర్ రైల్వే సొసైటీకి చెందిన కుర్మా మోజేష్ విజయవాడ లో యూనివర్సల్ ట్రావెల్స్ సంస్థ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2019 నుండి 2023 మధ్యలో అనేకమంది నిరుపేదలను విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 10 లక్షలు వసూలు చేసి, నేటికీ పంపించకుండా బాధితులకు కనిపించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కరీంనగర్ చెందిన బాధితులు తనను సంప్రదించడంతో కర్మా మోజస్ ఆచూకీ కోసం వెతికి అతనిపై విజయవాడలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిందితునిపై తగిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం అండగా నిలిచిన దుబ్బాల శ్రీనివాస్‌కు బాధితులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## చెల్పూర్ లో చలివేంద్రం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శనివారం చలి వేంద్రం ప్రారంభమైంది. వేసవిలో ప్రజల దాహార్తిని




తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ ఏరియా మేనేజర్ ఖాజాబీ తెలి పారు. కాగా చలివేంద్రం ఏర్పాటుకు బుజ్జ సరిత, అంబాల కుమార స్వామి, జేబునిస దాతలు సహాయం చేశారని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో రజిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలోని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలో పలు గ్రామాలలో అక్రమ నిర్మాణాలు చేస్తూ పలువురు నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండల వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తూ నిబంధనలను భేకాతర్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మించిన భవనాలను కూల్చివేయాలని కోరుతున్నారు.

## రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం ఏర్పాటు

### - హుజురాబాద్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు

**సూర్య, ఇల్లందకుంట**



కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం హుజురాబాద్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ చందు రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరంకు అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని తెలిపారు. 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఈ వైద్య శిబిరంలో షిఫ్టుల వారీగా వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తారని, అందుకు తగ్గట్టు వైద్య సిబ్బందిని డిప్యూటేషన్ పై ఈ శిబిరంకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ శిబిరంలో ముఖ్యంగా స్నేక్ బైట్ వ్యాక్సిన్, డాగ్ బైట్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్, మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే ఎన్.సి.డి స్క్రీనింగ్, అబా కార్డ్స్ జనరేట్ చేయడం జరుగుతుందని, శుక్రవారం సభ, ఆరోగ్య మహిళా కార్యక్రమం, టిబి గురించి జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ అవగాహన కల్పిస్తారని అన్నారు. 108 సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఎవరికైనా అనుకోని ప్రమాదం జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి అవసరం మేరకు పై ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే వారికి వైద్య పరీక్షలు చేసి అవసర మేరకు మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరంను భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుని వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వండి

**సూర్య,హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాద మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మరణించిన వ్యక్తికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని అన్నారు. పోలీసులకు ఉన్న కొంత సమాచారం ప్రకారం అతని పేరు రాకేష్ అయి ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి హుజురాబాద్ ప్రాంతానికి ఎందుకు వచ్చాడు. ఏ ప్రాంతం నుంచి వచ్చాడో తెలియడం లేదని అన్నారు. వ్యక్తి ఆరెంజ్ కలర్ షర్టు, వైట్ ప్యాంటు ధరించాడని అన్నారు. యువకుని వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. సమాచారం మరింత త్వరగా వెళ్లేందుకు ప్రతి ఒక్కరు తమ వద్ద ఉన్న సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ చేయాలని అన్నారు. ఎవరికైనా యువకుడి వివరాలు తెలిస్తే 8712670773, 7569919123 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ళ నరేష్

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు దేశ ఉప ప్రధానమంత్రి దేశానికి ఎనలేని సేవలు అందించి



న బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం చిగురుమామిడి మండల కేంద్రములో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళ నరేష్, రాజిరెడ్డి కిరణ్, భారత్, సదానందం, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి పార్లమెంట్



కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ, తణుకు సాయికృష్ణ, చాడ ఆనంద్, నేదునూరి అనిల్, బొడ్డు అశోక్, అరవింద్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య,చొప్పదండి**

చొప్పదండిలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు కడారి గంగరాజు ఆధ్వర్యంలో స్థానిక



అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ పాల్గొని బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గంగరాజు,ప్రధాన కార్యదర్శి అరవింద్, ఉద్యోగులు అంజయ్య,దినకర్,రత్నం,తిరుపతి,శేఖర్,రాములు,హన్మంతు,ఈశ్వర్, అనిల్,రిటైర్డు MEO రాజా మల్లయ్య,రాజాలింగం,మాజీకౌన్సిలర్ మహేష్, దండే కృష్ణ,మాజీ ఎంపీటీసీ రత్నం, కనకయ్య, డేవిడ్,అనిల్, రాజయ్య, అంజయ్య, నర్సింగరావు,శ్రీనివాస్,లచ్చయ్య,చంద్రయ్య,హరీష్, అశోక్, సురేందర్, లక్ష్మణ్, యుగేందర్,శ్రవణ్,నరేష్ రావన్,శ్రీనాథ్,రామారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువుగా రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

అణగారిన ప్రజల శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసి, అజాతశత్రువుగా రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ



పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి,సమర్ధ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో శనివారం రోజున మొగిలిపాలెంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయులన్నారుదళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత అని తెలిపారు.

# కాంగ్రెస్ మహాత్మ గాంధీ, అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోజై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్రను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ప్రారంభమయినట్లు పేర్కొన్నారు. మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. దేశంలో ఉన్న ప్రజలను విడగొట్టాలని చూస్తున్న బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎండ కడుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించిన కుల గణనను పూర్తిచేసి దేశంలో ఒక రోల్



మోడల్ గా నిలిచిందని, ఎస్సి వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బిల్లు ఆమోదింప చేయడం జరిగిందని అన్నారు. ఈ ర్యాలీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు చారిత్రకమైన బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం లోక్సభలో రెండు చట్టాలను రాజ్యాంగ సవరణ జరిపి షెడ్యూల్ 9 లో చేర్చాలనారు. పిసిసి అధ్యక్షులు, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిన్నటి రోజున బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ గర్జన నిర్వహించడం జరిగిందని,ఇందులో పలు పార్టీలు పాల్గొని తమ మద్దతును కూడా తెలియజేయడం జరిగిందనారు. కేంద్ర ప్రభుత్వం తొందరగా రెండు చట్టాలను షెడ్యూల్ 9 లో చేర్చాలని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలసి ధన్యవాదాలు తెలపడం జరిగిందని అన్నారు. అనేకమంది ప్రధానిలు కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక సంక్షేమ పథకాలు అమలుచేశాయని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు పోతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఐఎంఏ ఆర్పిఎల్ విజేతగా రక్షక్ రేంజర్స్

**సూర్య, వేములవాడ:3**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో రక్షక్ రేంజర్స్ జట్టు విజేతగా నిలిచింది. వేములవాడ పట్టణంలోని బాలానగర్ మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో గ్రూప్ ఎ లో జస్టిస్ జాగ్వార్స్ (అడ్వకేట్స్), లయన్ లెజెండ్స్ (లయన్స్ క్లబ్ మెంబర్స్), మెడికో మార్వెల్స్ (డాక్టర్స్) జట్లు, గ్రూపు బి లో రక్షక్ రేంజర్స్ (పోలీస్), బ్లాక్ బోర్డ్ బ్లాస్టర్స్ (టీచర్స్), హెడ్ లైన్ హిట్టర్స్ (మీడియా) జట్లు పోటీపడ్డాయి. లీగ్ దశలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జస్టిస్ జాగ్వార్స్, రక్షక్ రేంజర్స్ జట్ల మధ్య శనివారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న రక్షక్ రేంజర్స్ జట్టు 13.5 ఓవర్లలో 99 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. అనంతరం వంద పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జస్టిస్ జాగ్వార్స్ జట్టు 11.3 ఓవర్లలో కేవలం 43 పరుగులు మాత్రమే చేసి




ఆల్ అవుట్ అయింది. ఫలితంగా రక్షక్ రేంజర్స్ జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐఎంఏ ఆర్ పి ఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రక్షక్ రేంజర్స్ ఆటగాడు సిహెచ్ రాజు బ్యాటింగ్లో 17 బంతుల్లో 25 పరుగులతో నాట్ అవుట్ గా నిలవడంతోపాటు మూడు ఓవర్లు బౌలింగ్ చేసి తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. రన్నర్స్ గా నిలిచిన జస్టిస్ జాగ్వార్స్ జట్టులో బర్ల శ్రీను తను వేసిన మూడు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు సాధించి ఉత్తమ బౌలర్ అవార్డు పొందారు. మహిళ వైద్యుల మధ్య జరిగిన పోటీలో వేములవాడ వైద్యులతో కూడిన శక్తి వారియర్స్ జట్టు సిరిసిల్ల వైద్యులతో కూడిన రుద్రమ రైడర్స్ పై విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. విజేతలకు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లీలా శిరీష, ఉపాధ్యక్షుడు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ అభినయ్, సీనియర్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ స్వామి, డాక్టర్ మనోహర్, డాక్టర్ ఎం ఆనంద రెడ్డి, డాక్టర్ ఎన్ పద్మలత, డాక్టర్ శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, గవర్నమెంట్ లీడర్ బొడ్డు ప్రశాంత్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఆయా జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

భారత మాజీ ఉపరాష్ట్రపతి, స్వాతంత్ర సమర యోధులు, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మన దేశానికి చేసిన సేవలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన తెగువ గురించి స్మరించుకున్నారు. జగ్జీవన్ రామ్ చూపిన బాటలో నేటి యువత నడవాలని ఆకాంక్షిం



చారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటి అధ్యక్షులు మట్టెడ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎండి. ఖాలీద్ హుస్సేన్, మాడుగుల ఓదెలు, మేకల తిరుపతి, సమ్మయ్య, రాజలింగం, శ్రీనివాస్, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, వెంకటరాజం, మధు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**- కనుకులగిద్దెలో....**

హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పుల్ల రాధ, మిడిదొడ్డి రాజు, బండారి సదానందం, తునికి రవి, సంపత్, వేల్పుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణానికి ముస్తాబైన ఆలయం..

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ సీత రామచంద్ర స్వామి వారి ఆలయం ఆదివారం స్వామివారి కల్యాణం కావడంతో శనివారం ఆలయాన్ని కళ్యాణానికి ముస్తాబు చేశారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిమేని గోపి, మండల అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని కనగర్తి గ్రామంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**సూర్య గంభీరావుపేట**



భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఎంపీడీవో రాజేందర్ ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీడీవో రాజేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుపడిన, భారతదేశ మాజీ ప్రధాని అని బాబు జగ్జీవన్ రావ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ రాజేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలనీ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోసల రామచంద్రం ఉపాధ్యక్షుడిగా దోసల రాజనర్స్ ప్రధాన కార్యదర్శి టేకుమల్ల స్వామి కోశాధికారి తోడేటి చంద్రం సలహాదారులుగా పరిగెల రాజు పరిగెల సురేష్ మద్దెల బాలరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గ ఎన్నికకు ముఖ్యఅతిథిగా జిల్లా తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం హాజరై నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గం సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మాలల మీద జరుగుతున్న దాడులు వర్గీకరణ విషయంలో మనమంతా ఏకతాటిపై ఉండి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే విధంగా హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ జింక శ్రీధర్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, దేశ మాజీ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటి యువతకు మహనీయుని స్ఫూర్తి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అణగారిన వర్గాల నుండి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్నసిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజు, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, పొత్తూరి మనోహర్, లక్కే దినాకర్, మల్లారం హరీష్ పాల్గొన్నారు.

# సెక్యులర్ వాదుల ముసుగులో మైనారిటీలకు అన్యాయం

## - జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్

సూర్య కరీంనగర్ టౌన్

ఇటీవల కేంద్రం లోక్ సభ, రాజ్య సభ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లిల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్ అన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ పలువురు మైనారిటీ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ... ఈ దేశంలో రైల్వే, రక్షణ శాఖ వక్ఫ్ కు 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. 1995 చట్టం ప్రకారం దేవుని (అల్లా) పేరుమీద ఈ భూములు అల్లా కు ఇవ్వడం జరిగింది. ఈ భూములను ప్రైవేటుపరం చేయడానికి




ముస్లింలకు అన్యాయం చేసి, మరొక వర్గం వారిని సంతృప్తి పరచడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ మెజారిటీతో ఉభయ సభలలో బిల్లును ఆమోదింప చేసింది. సెక్యులర్ పార్టీలు అని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, చిరాక్ పాశ్వాన్, దేవగౌడ ముస్లిం ఓట్లను దండుకొని నేడు మతతత్వ పార్టీతో చేతులు కలిపి బిల్లుకు మద్దతు ఇవ్వడం దారుణం, వీరికి రాబోయే ఎన్నికల్లో ముస్లింలు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. వక్ఫ్ ఆస్తుల ప్రయోజనాలు పేద ముస్లింలకు చెందాలని బిజెపి నేతలు ప్రచారం చేసుకుంటూ ముస్లింలకు అతి పెద్ద ద్రోహం చేస్తున్నారు .వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పేరుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం మైనారిటీలకు చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈనెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండి పై మిలియన్ మార్చ్ నిర్వహించనున్నాము అని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నిహాల్ అహ్మద్, లయీక్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్ కలిముద్దీన్ మహమ్మద్ అమీర్ మహమ్మద్ చాంద్ మహమ్మద్ పాషా హనీఫ్ షబానా బేగం బషీర్ అజ్మత్ సిరాజ్ అక్బర్ ఖురేషి జాఫర్ ఇర్ఫాన్ ఎం ఎం రెహమాన్ ఫిరోజ్ అబ్దుల్ భారీ మున్నా ఆరిఫ్ షాకీర్ సలీం జమీల్ సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు

సూర్య జగిత్యాల ప్రతినిధి



తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం 118 జయంతి వేడుకలను నిర్వహించారు. శనివారం సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాశ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్, యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్, పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ, జిల్లా, డివిజన్, మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ పేదల పాలిట పెన్నిధి,

సూర్య కోరుట్ల రూరల్



బాబు జగ్జీవన్ రామ్ పేదల పక్షపాతని పేదల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన వ్యక్తని బాబు జగ్జీవన్ జయంతి, సందర్భంగా కల్లూరు గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు స్వతంత్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉన్న వ్యక్తని భారతదేశ తొలి దళిత ప్రధాని బాధ్యతలు ఎంతో బాధ్యతతో నిర్వర్తించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, చేసుకోవడం ఎంతో శుభసూచకమని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు, వనతడుపుల అంజయ్య, తెలియజేశారు. ఆయన జయంతి సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం బీహార్ లోని ఒక. చిరు గ్రామంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ అనేకమైన పోరాటపట్టిన గల వ్యక్తి అని స్వతంత్ర ఉద్యమంలో ముందు వరుసలో ఉండి అనేక సందర్భాలు జైలు జీవితాన్ని గడిపినారని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు నరసయ్య, జగన్, రావు, నడిపి మల్లయ్య, శేఖర్, అనిల్, ప్రమోద్, మనోజ్, అనిల్, సోమిశెట్టి రాజ్యం, పుల్లూరి నర్సయ్య, రాజేష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, తెలియజేశారు.

## రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూమయ్య

సూర్యరాయికల్



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన చిట్యాల భూమయ్య జగిత్యాల రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.కాగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూమయ్య తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆ సంఘం జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి,తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చిట్యాల భూమయ్యను అభినందించారు.ఈ సందర్భంగా మేధావులు,విద్యావేత్తలు,రాజకీయ నాయకులు, అల్లీపూర్ గ్రామస్తులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ గా మ్యాక లక్ష్మణ

సూర్య మల్యాల



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యవర్గం కమిటీ శనివారం నిర్వహించారు ఉత్సవ కమిటీ చైర్మన్ గా మ్యాక లక్ష్మణ ఏకంగా ఎన్నికయ్యారు వైస్ చైర్మన్ గా వెంకట స్వామి మారం పెల్లి లక్ష్మణ ముద్దమల్ల స్వామి ప్రధాన కార్యదర్శిగా మల్యాల ఈశ్వర్ సంయుక్త కార్యదర్శిగా చిట్యాల రాజయ్య శనిగరపు తిరుపతి తోడేటి బాబు నర్సయ్య ప్రచారకార్యదర్శిగా దొనకొండ రమేష్ నక్క అనిల్ శ్రీనివాస్ గౌరవ సలహాదారులు గౌతమ్ కృష్ణారావు నర్సయ్య నక్క రాజయ్య గుడిసె రవి బెజ్జంకి చిన్న దుర్గయ్య ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నల్లాల సంజీవ్ ఏంసి డైరెక్టర్ ముప్పారపు సాగర్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ గా బాగోజి ముఖేష్ ఖన్నా .

సూర్య జగిత్యాల



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ సీనియర్ నాయకుడుబాగోజి ముఖేష్ కన్నా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మన్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కన్నాకు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సూర్య మల్యాల



దివంగత మాజీ ఉపప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాలువల సంజీవ్ ఆధ్వర్యంలో ఎక్స్ రోడ్ వద్ద నాయకులు ఆయన విగ్రహానికిపూలమాలవేసి నివాళు లర్పించారు ఆయన చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రవిశంకర్ మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ మిట్టపెల్లిసుదర్శన్ దారం ఆది రెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి అజార్ శనగరపు తిరుపతి నక్క రాజన్న గుడిసె రవి మల్యాల ఈశ్వర్ ముప్పారపు సాగర్ మోతుకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో,ఘనంగా మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సూర్య కోరుట్ల రూరల్



సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు, భారత స్వతంత్ర సమరయోధుడు, దళితుల హక్కు కోసం నిరంతరం కృషి చేసిన నేత అని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. భారత రాజకీయ రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని తన జీవితమంతా సమాజసేవ స్థాపన కోసమే కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ తన పరిపాలన దక్షతలో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన జగ్జీవన్ రావ్ అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కొక్కుల మహదేవ్, ఎండి రఫీ దిన్, సుల్తాన్ ,బాలే మారుతి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు...

### - నివాళులర్పించిన జువ్వాడి నర్సింగరావు

సూర్య కోరుట్ల టౌన్

బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారని భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పని చేశారని ఆయన అన్నారు.అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు.దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు.భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రావ్ ఒకరని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి,కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సూర్యరాయికల్2



స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త, రాజకీయవేత్త,మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలురాయికల్ పురపాలక సంఘం కమీషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.మనోహార్,హెల్త్ అసిస్టెంట్ సురేష్,జూ.అసిస్టెంట్ హరీష్,రాజ్ కుమార్,ఫయజ్, బిల్ కలెక్టర్ నరేష్,సుదర్శన్,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

సూర్య సెంటినరీ కాలనీ



రామగిరి మండలం బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ ప్రమాదవశాత్తు గాయపడటంతో శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తే చంద్రమౌళి, దాసరి శివ, అనవేన రాయమల్లు, అంకతి రాజేందర్, నేదురు సురేష్, ఊదరి రవీందర్, ఇల్లందుల సంజీవ్, అంకతి కుమార్, బరపటి కొమురయ్య, బొంతల రవి, తాళ్లపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్ళుతున్న అధికారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం

సూర్య సెంటినరీ కాలనీ



ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం లో సీనియర్ సర్వే అధికారిగా విధులు నిర్వహించి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 కు బదిలీపై వెళ్ళుతున్న పి.ఫణీంద్ర ని జీఎం కార్యాలయం నందు అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు, ఏరియాలోని అధికారులు శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సాధారణమైన విషయమని, ఆర్జీ-2 ఏరియాలో వీరు ఎంతో సమర్థవంతంగా పని చేశారని, బదిలీపై వెళ్లిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలంబించి మంచి పేరు తెచ్చుకోవాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం (పర్సనల్) %c% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్క దేశాయ్, సివిల్ డిజిఎం ధనుంజయ, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, సివిల్ జెఇ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి పేదవాడి కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో, కలవచర్ల రేషన్ షాప్ లో, బుధవారం పేట గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి లకు రేషన్ బియ్యం లబ్ధిదారుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్యుల ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని



అన్నారు. అలాగే బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న సహాయం అందేలా అధికారులను పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు, మాజీ ఉమ్మడి ముత్తారం సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోల్లపెల్లి స్వామి గౌడ్,మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, పులి రాజేశం గౌడ్, తొట్ల మదనయ్య, ఎస్కే జమీల్, మెడగొని రామ్ చందర్, కలవచర్ల లో జరిగిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిపాక సారయ్య, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు గంట పద్మ, ఎండి మంజుర్, మాజీ ఎంపీటీసీ కొట్టె సందీప్, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, బుధవారం పేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మొగిలి నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, పన్నూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు ముస్త్యాల శ్రీనివాస్, చిందం మహేష్, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాట%శీ% సత్యం, మొతుకూరి నవీన్, సిద్దం మురళి, తాటి సతీష్, ముమ్మడి రఘు, ఉదుత శంకర్, గాజుల భూమయ్య, పల్లె వెంకటేష్, గంధ%శీ% రమేష్, ప%శీ%జాల కనకయ్య, పంజాల రాకేష్, జాగిరి రజిత, పెరుమాండ్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుంది

**- కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి**

**సూర్య, భీణవంక**



బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని కుడా చైర్మన్ ఇనుకాల వెంకట రామిరెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండలం కోర్కల్, మామిడాల పల్లి, బేతిగల్ గ్రామాల్లో జై భీమ్, జై బాబు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రను ప్రారంభించారు. గ్రామాల్లోని వీధి వీధికి తిరుగుతూ బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని ఏ విధంగా అవమాన పరుస్తుందో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచారని, దీనికి క్షమాపణ చెప్పి, మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమగ్రతకు తామందరం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. డప్పు చప్పుళ్ళతో వాడ, వాడలా తిరుగుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని, గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రభుత్వం పై ఏటా 2300కోట్ల రూపాయల భారం పడుతున్న పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఇంచార్జీ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్ గౌడ్, ఎండి. రషీద్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ మధుకర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మద్ది అనిల్, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, నల్ల కొండాల్ రెడ్డి, పైడి కుమార్, పోలు లక్ష్మణ్, మధుసూదన్, శ్రీపాల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గుడిపాటి లక్ష్మారెడ్డి, మాధవరావు, శీలం తిరుపతిరెడ్డి, మద్ది అనిల్, విద్యా సాగర్, ప్రశాంత్, శ్రీనివాస్, పటేల్, చినాల ఐలయ్య యాదవ్, కర్ర రాంగోపాల్ రెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ ప్రముఖ పాత్ర

**సూర్య,రాయికల్**

తెలంగాణ అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్స్, ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం సాయి ఈశ్వరి, సందూరి కరుణాకుమారి,దయావతి, భాగ్యలక్ష్మి అన్నారు. రాయికల్ మండలానికి చెందిన పలువురు అంగన్వాడి కార్యకర్తలు ఏఐటియుసి లో చేరగా,వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.రాయికల్ మండలానికి చెందిన బి.వనిత, కే.లావణ్య, బి.శాంత,మమత, జమున,స్రవంతి, ఉమారాణి ,రాధిక, సుమలత, పలువురు అంగన్వాడి ఆయాలు యూనియన్ లో చేరారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, ధర్మపురి:**



మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకో వాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 118 వ జయంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగిన ప్రముఖ భారతీయ కార్యకర్త, రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారని అన్నారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలను ఆయన నిర్వహించారని తెలిపారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కుంట సుధాకర్, రఫియుద్దీన్, సీపతి సత్యనారాయణ , రంగు అశోక్, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం.

**- కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి శ్రీ మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. ముగ్గురు అమ్మవార్లతో మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీతో పాటు పుర ప్రముఖులు పాల్గొననున్నారు. కెబి శర్మ గారి శిష్య బృందంచే సంగీత విభావరి కూడా నిర్వహించనున్నారు. సమస్త భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## మల్లన్న పల్లెలో సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక మండలం మల్లన్న పల్లి గ్రామంలో పొన్నాల శ్రీనివాస్ రేషన్ షాప్ 332 సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేసి ప్రజల మన్ననలను పొందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గట్టయ్య, బొబ్బల కొండల్ రెడ్డి, కాగిత కొమురయ్య, మండల కరుణాకర్, గడ్డి ముత్తు, గాజుల రాజీరు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ అందరి ఆదర్శప్రాయులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం మైతాపూర్, ఇటిక్యాల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కొడిమ్యాల భూంరావ్ సమక్షంలో అంబెడ్కర్ యువజన సంగం అధ్యక్షులు నిగా భూమేశ్వర్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవం నిర్వహించారు.మైతపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తలారి రాజేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల యువజన సంఘం ఉపాధ్యక్షుడు గంగాధర్,క్యాషియర్ రాజాం, కార్యదర్శి శంకర్, సంఘ సభ్యులు కొండయ్య,లక్ష్మిరాజం,రాకేష్, దశకుమార్,శేఖర్,శ్రీధర్,శ్రీనివాస్,అజయ్,రాజు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన 2002-03 సంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులు అదే గ్రామానికి చెందిన తోటి స్నేహితుడైన రామస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. రామస్వామి తల్లి అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిసిన సోమ రమేష్ రెడ్డి,తీగల జగదీశ్వర్ రెడ్డి,ఎల్లాల చంద్రశేఖర్ రెడ్డి, కటకం రంజిత్ కుమార్ కలిసి తోటి స్నేహితుల వద్ద విరాళాలు జమచేసి 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు.ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఆదుకుంటామన్న భరోసాని ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితులనేవారు ఆటల్లో పాటల్లో సంతోషకరమైన విషయాలలోనే కాకుండా, కష్టకాలంలో ఆ పరిస్థితి నుండి వారిని బయటకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు.

## సన్న బియ్యం పంపిణీ దేశం లోనే చరిత్రాత్మకం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి**

**సూర్య ధర్మారం**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం దేశం లోనే చరిత్రాత్మకం అని ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం మరియు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామ రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉత్తమ్ కుమార్ రెడ్డికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేస్తామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్న ఆలోచన అన్న చేశారా అని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత ఆర్ టీ సీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహన కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య - మానకొండూర్ :**
రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై దేశవ్యాప్తంగా పాదయాత్రకు పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ తెలిపారు. పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 4వ రోజు అన్నారం,లలితపూర్, దేవంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను పార్టీ కార్యకర్తలకు తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి



ముఖ్య అతిధిగా ద్యావ శ్రీనివాస్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న మతతత్వ వ్యతిరేక విధానాలలో ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు .దాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని తెలిపారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్.గాంధీ, పూలేలాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు దేవేంద్ర ,నాయకులు రామిడి తిరుపతి, టేకుమల్ల అంజయ్య, బుర్ర శ్రీధర్ గౌడ్,పాకాల వందన రెడ్డి,బందెల మహేందర్,రామగిరి సంతోష్, మీస సత్యనారాయణ, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్ గౌడ్,కనకం అశోక్,కొండ్ర సురేష్,కనకం రాకేష్,తాళ్లపల్లి నరేష్, బండి మల్లేశం,ఏగోలపు శ్రీనివాస్, వరహాల చారి,రాపాక సుభాష్,కత్తెర్ల స్వామిలచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా లోని వారి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పూలమాలవేసి నివాళులర్పించినారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, చింతకుంట మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ర సూర్య శేఖర్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, పబ్బతి శ్రీనివాస రెడ్డి, నయీమ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దళిత జాతికి స్ఫూర్తిదాత బాబు జగ్జీవన్ రామ్

**- AIYS జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ దేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా చిన్నతనంలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ అని , అణగారిన వర్గాల కోసం అను నిత్యం కృషిచేసిన మహానీయుడని,ఆయన జీవితం సామాజిక న్యాయం, సమానత్వం, స్వాతంత్ర్యం కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి ఆలువాల సంపత్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు అల్వాల కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు కిన్నెర అంజి,ఆలువాల అనిల్ గన్నేరువరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రేపాక బాబు,చింతల వెంకన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆట వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్లో మేము సైతం యువసేన ఫౌండేషన్, ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే మహిళలకు, పిల్లలకు ఎలగందుల హన్సిక పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు చెస్ బోర్డ్స్ బాల్స్ బ్యాట్ బాల్ మహిళలకు స్టీల్ బాక్సులు అశోకు కవిత దాతల సహకారంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు,చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## బీసీల సంఘటితానికి సాధన సమితి ఏర్పాటు

**- వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీల సాధికారత కోసం సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను సాధించేందుకు "మన ఆలోచన సాధన సమితి"( ఎం ఏ ఎస్ ఎస్) ఏర్పాటు చేయడం జరిగిందని "మన ఆలోచన సాధన సమితి" (ఎం ఏ ఎస్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు అన్నారు. కరీంనగర్లోని పద్మశాలి ట్రస్ట్ భవన్లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి చెందేందుకు సమాజం ఏకం కావాలన్నారు. బీసీలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఆచారాలు, సాంప్రదాయాలు, పెంపొందించేందుకు ఏప్రిల్ 15న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 20,000 మందితో మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున మహాసభకు హాజరు కానున్నారని వారి పేర్కొన్నారు. వెనుకబడిన తెలంగాణను చైతన్యం నింపేందుకు స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, బొజ్జం నరసింహులు లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నారు. అన్ని జిల్లాలలో సమావేశాలను ఏర్పాటు చేసి హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెతుకు సత్యం, డాక్టర్ వెంకట్ యాదవ్, దొంత ఆనందం, వేముల రామ్మూర్తి, కృష్ణమూర్తి, రాజేష్ యాదవ్, భీమనాథుని సత్యనారాయణ, రాజేశం, ధనంజయ, స్వామి, పరుశు రాములు, వంశీకృష్ణ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం


**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన, సన్ రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డయాబెటిక్, బిపి, ఇసిజి పరీక్షలు 276 మందికి చేసి తగు ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్, లయన్ మమత వేణు, తాజా మాజీ కార్పొరేటర్లు లయన్ ఏదుల్ల రాజశేఖర్, సుదగోని మాధవి కృష్ణగౌడ్, లయన్ గోనె చంద్రారెడ్డి, లయన్ ఆరెపల్లి సంపత్, 17 వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ సాయికిరణ్, క్యాంప్ మేనేజర్ పొత్తూరి రాజేందర్, హాస్పిటల్ సిబ్బంది, ఆస్తపురం మారుతి, అస్తపురం రమేష్, వరాల నర్సింగం, పొత్తూరి దేవదాస్, బన్నాజీ, కనకాచారి, కత్తుల లక్ష్మణ్ సమీప కాలనీ వాసులు, శాతవాహన వాకర్స్ పాల్గొనడం జరిగింది.

## హనుమాన్ చాలీసా బుక్కులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం పాటిమీది హనుమాన్ దీక్ష దారులకు హనుమాన్ చాలీసా బుక్కులను గుర్రాల చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పంపిణీ చేశారు. హనుమాన్ దీక్ష దారులకు హనుమాన్ చాలీసా బుక్కులను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.



## అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

**సూర్య - మానకొండూర్ :**
అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్? బాబూ జగ్జీవన్ రామ్ .ఆయన చేసిన పోరాటాలు ఇప్పటి తరానికి కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తాయనడం అతిశయోక్తి కాదని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. బాబు జగ్జీవన్ రావు 117వ జయంతిని పురస్కరించుకుని మానకొండూర్, దేవంపల్లి గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మానకొండూరు లో పలువురు నేతలు బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న, పీడిత దళిత దీన జనుల కోసం జీవితాంతం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్,నాయకులు మానకొండూర్ బాబూ జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ సభ్యులు,నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, గసికంటి సంపత్, పిట్టల మధు, ఎండి తాజుద్దీన్, ఉండండి శ్యామ్ సన్,అనిల్,శేఖర్, కొత్తకొండ శంకర్, తదితలు పాల్గొన్నారు.

## నియామకం

**సూర్య - మానకొండూర్ :**



మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర శ్రీకాంత్ గౌడ్ ను కిసాన్ సెల్ మండల అధ్యక్షునిగా నియామకమయ్యారు. మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ శ్రీకాంత్ గౌడ్ కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, ఉపాధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, ఎఎంసి చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల నాయకులకు బుర్ర శ్రీకాంత్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అనే కార్మికుడి తల్లి మృతి చెందగా శనివారం ఆయన ఇంటికి సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏండిగా రవీందర్ రావు, లద్దనూరు కుమార్, కమిటీ సభ్యులు, కోశాధికారి మేకమల్ల రాము మృతురాలి కుమారుడు సమ్మయ్యకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటి సభ్యులు రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా కరీంనగర్ సర్కిల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఎస్ఈ మేక రమేష్ బాబు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో 30 ఏళ్లు కేబినెట్ మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయన సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. లు పి చంద్రమౌళి ,కాళిదాసు, ఏడీలు అంజయ్య ,జి శ్రీనివాస్, రాజలింగు ,కిరణ్ కుమార్ ఏవో అరవింద్, పిఓ బండారి చంద్రయ్య, శ్రీనివాస, మునిందరు, కే శ్రీనివాస్ ,రమేష్, బాలకిషన్ ,షఫీ ,శ్రీకాంత్, మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే చారిత్రాత్మకం సన్న బియ్యం పంపిణీ.

**- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశంలోనే చారిత్రాత్మకమైన నిర్ణయమని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక ధరల దుకాణలలో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తామని, రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత వానాకాలం నుండి సన్నవడ్లకు రైతులకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా జరుగుతుందని, అవసరమైతే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి రూ. 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల రేషన్ కార్డుల జారీ చేయబోతున్నామని గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని విమర్శించారు. అనంతరం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ రావు, ఎంపీడీవో పూర్ణచందర్ రావు, డి టి గర్రెపల్లి శంకర్ గౌడ్, ఆర్ ఐ బండ రాజేందర్, నాయకులు గోపగోని సారయ్య గౌడ్, లంక సదయ్య, రామిడి తిరుపతిరెడ్డి, చదువు రామచంద్రారెడ్డి ,తులా మనోహర్ రావు, గాజన వేన సదయ్య,ఎండి సజ్జు, సబ్బని రాజమల్లు ,బాల సమ్మయ్య ,ఈద సత్యనారాయణ రెడ్డి, ఎండి మునీర్, సొన్నాయి టెంకము శివ రామ కృష్ణ , గుడ్ల సంపత్,మేడి అశోక్ గౌడ్, అంబాల రాజేందర్, కాల్వ వేమారెడ్డి,ముస్కు మధుకర్, నేదురురమేష్, రానవెన రామస్వామి, కూససతీష్, జంగిలిరాజేష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, జిల్లా,మండల, గ్రామ,స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.

**సూర్య యైటింక్లైన్ కాలనీ.**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం రోజున యైటింక్లైన్ కాలనీ 17 డివిజన్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారి కంగా ప్రారంభించారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ గొప్ప సంక్షేమ పథకం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతోంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం పేదలకు అండగా నిలబడటం నిత్యవసర వస్తువుల్లో ముఖ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుంది రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోంది రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మారెల్లి రజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేశ్ , మాజీ కార్పోరేటర్ సగంటి శంకర్ నాయక్ , జక్కుల దామోదర్ , అనుము రాములు, మార్కా రాజు , దేవనపల్లి చక్రపాణి , తిరుపతి రెడ్డి , సాగర్ యాదగిరి తిరుపతి , మెరుగు రాజేశం , సునీత , సంభయ , కుమార్, రాజు, అవినాష్ , సారయ్య , నాయక్ , అప్సర్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్ని సింగరేణి పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సూచనల మేరకు స్థానికంగా సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ -3 యందు ఏప్రిల్ 10 నుంచి ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని 8వ కాలనీ మరియు చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని, పాలిటెక్నిక్ ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, బి-టెక్ లో లేటరల్ ఎంట్రీ ద్వారా అవకాశం సులభం అవుతుందని వారు తెలిపారు. పూర్తి వివరాల కొరకు పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు ని సంప్రదించాలని పాఠశాల కరెస్పాండెంట్, ఆర్జీ-2 ఏరియా అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్ తెలిపారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి...

**- 8న జరిగే ప్రజా ధర్నా ను విజయవంతం చేయండి**

**- సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ.వెంకన్న**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, ఈ నెల 8న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ.వెంకన్న పిలుపునిచ్చారు. సెంటినరీ కాలనీ లో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ. వెంకన్న మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బీజేపీకి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని, ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు,మేధావులు, ఆలోచన పరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పి.రమేష్, రాజనర్సు, జి.లింగయ్య, సంపత్, ఎస్కే ఇమామ్, రాజమౌళి, సదయ్య, ఓదెలు, రాజమౌళి,యాకుబ్, కుమార్, శ్రీనివాస్, రమేష్, సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి యాజమాన్యం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీ లో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా, 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, పేద ప్రజల అభ్యుదయ కోసం, దళితుల అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రవ ంలో జిల్లా మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి నాయకులు ఇరుగురాల సంపత్, ఆసం సతీష్, ప్రభాకర్, ప్రశాంత్, రాజశేఖర్, రోహిత్, జగదీష్, తదిత రులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల వద్ద మోడీ చిత్రపటం పెట్టాలని ఎమ్మెల్యేకు వినతి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్రంలోని రేషన్ షాపుల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం పెట్టాలని బిజెపి నాయకులు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతి పత్రం అందజేశారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం తో పాటు ఆయా గ్రామాల్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారం రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసి స్థానిక బిజెపి నాయకులు కూస రాజు, ముస్కు సంపత్ రెడ్డి, ముస్కు శివరామకృష్ణ లు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తానని, అదేవిధంగా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు నరేంద్ర మోడీ ప్రభుత్వం వేలాది కోట్ల నిధులు కేటాయిస్తుందని, మన రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు మన రాష్ట్రానికి అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకురావాలని మీ ఎంపీల దృష్టికి తీసుకువెళ్లాలని బిజెపి కార్యకర్తలకు ఎమ్మెల్యే విజయ రమణారావు సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.

**సూర్య ఓదెల**

మండలం లోని మారుతి ఫంక్షన్ హాల్ లో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ విజయవంతం చేయాలని కోరారు. మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు, పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ ,గట్టు శ్రీనివాస్ ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గుండేటి మధు ,దామోదర్ రెడ్డి, సమ్మిరెడ్డి , ఆరెల్లి మల్లయ్య, రౌతు జలపతి, పోతుగంటి రాజు ,ఇంద్రారెడ్డి, కిషన్ రెడ్డి, నాయకులు పోలోజు రమేష్ మద్దెల శ్రీనివాస్ సురేష్ గౌడ్, గొర్ల కుమార్, శ్రీనివాసు ,సదానందం, అశోక్ , బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామంలో శనివారం బీఆర్ ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు కమాన్ పూర్ మండలం నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ కొండా వెంకటేష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ లు జాబు సతీష్ , పోలుదాసరి సాయి కుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, రెడ్డి రాయనర్సు, దండే కిషన్, జాబు శ్రీనివాస్, బైరి అంజయ్య గౌడ్, దీకొండ కొమురయ్య, కొయ్యడ రవి, రాంపల్లి రవి, చినరాయుడు, తోట రాజ్ కుమార్, సాన సురేష్ కురుమ, తాటికొండ హరీష్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చైన్ మెన్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఏంవీటిసి నందు సర్వే విభాగం అసిస్టెంట్ చైన్ మెన్ మరియు హెడ్ చైన్ మెన్ పోస్టుల భర్తీకై అర్హత గల అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం.రాముడు ముఖ్య అతిథిగా హాజరైనారు. 5 అసిస్టెంట్ చైన్ మెన్ పోస్టులు మరియు 2 హెడ్ చైన్ మెన్ పోస్టుల భర్తీకై పరీక్షలు నిర్వహించగా 6 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు. ఈ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం.రాముడు తెలిపారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఎంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సర్వే అధికారి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.